# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 324 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 7-1-2025 | వెల : .రూ. 5.00

## భారత్‌లో ప్రవేశించిన హెచ్ఎంపీవీ వైరస్

- రెండు కేసులు నమోదు...
- బెంగళూరులో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్
- ధృవీకరించిన అధికారులు
- భయాందోళనలో ప్రజలు

న్యూఢిల్లీ,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు

-మిగతా 2 లో



## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

### లాయర్‌ను అడ్డుకోవడంపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,
ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని

-మిగతా 2 లో



## బీఆర్ఎస్ శకం ముగిసింది


-వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం

ఆదిలాబాద్,
తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం



హైదరాబాద్,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

-మిగతా 2 లో




## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

### కృత్రిమ మేథ విస్తరించడంలో కలసి పనిచేస్తాం

న్యూఢిల్లీ,
కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో

-మిగతా 2 లో




## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

- ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి
- నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి

న్యూఢిల్లీ,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10

-మిగతా 2 లో



## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం
- మరో ఆరుగురి పరిస్థితి విషమం
- బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

రాయపూర్,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన


-మిగతా 2 లో

## రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ల బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి

వరంగల్,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా

-మిగతా 2 లో



# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ వైరస్

(మొదటి తరువాయి)

అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

ఎలా సోకుతుంది?

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్ల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది. ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి.

తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

**లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

(మొదటి తరువాయి)

అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

(మొదటి తరువాయి)

సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్- అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్థి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

(మొదటి తరువాయి)

సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్థరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు..

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు

(మొదటి తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం.

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

(మొదటి తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## బీఆర్ఎస్ శకం ముగిసింది

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఈపీఎఫ్‌ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

(మొదటి తరువాయి)

లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

### తెలుగు పంచాంగం 7/1/2025, మంగళవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:53
తిథి:
శుక్ల పక్ష అష్టమి
ప్రారంభం: జనవరి 6 ఉదయం 5:06
ముగింపు: జనవరి 7 ఉదయం 5:51
నక్షత్రం:
ఉత్తరాభాద్రపదం
ప్రారంభం: జనవరి 6 ఉదయం 1:25
ముగింపు: జనవరి 7 ఉదయం 2:11
శుభ సమయాలు:
అమృతకాలం: సాయంత్రం 4:45 నుండి 6:20 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 3:07 నుండి 4:30 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:21 నుండి 1:43 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:10 నుండి 11:52 వరకు
సాయంత్రం 3:32 నుండి 4:14 వరకు
వర్జ్యం: రాత్రి 10:50 నుండి జనవరి 8 ఉదయం 12:24 వరకు

పండితుల సూచన: మంగళవారం రోజున హనుమంతుడి పూజ విశేష ఫలితాలను అందిస్తుందని పండితులు పేర్కొంటున్నారు. శ్రీ ఆంజనేయ స్వామికి బెటాళ పూజలు, సుందరకాండ పారాయణం, మరియు నైవేద్యం సమర్పణ ద్వారా శత్రు నివారణ మరియు ఐశ్వర్యం లభిస్తాయి.

# ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చడం లయన్స్ క్లబ్ లక్ష్యం

**కడ్తాల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలో లయన్స్ క్లబ్ మల్టిపుల్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వీల్స్ అండ్ మిల్స్ కార్యక్రమాన్ని కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ జి. చెన్న కిషన్ రెడ్డి మామగారైన జంబుల రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ రాంరెడ్డి ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, "అన్నదానం మహాదానం. ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చడం లయన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం," అని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 450 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు క్లబ్ పి.ఆర్.ఓ పాషా తెలిపారు. ఈ




కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా లీడర్ జి. చెన్న కిషన్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి దో. నాదుల మహేష్, లయన్స్ క్లబ్ సభ్యులు చేగూరి వెంకటేష్, తాళ్ల అంజయ్య, గోవర్ధన్ రెడ్డి, పిప్పళ్ళ వెంకటేష్, గూదే రాజేందర్, బిచ్య నాయక్ లక్ష్మయ్య మరియు క్లబ్ పి.ఆర్.ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి



**ఆమనగల్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఆమనగల్ మున్సిపాలిటీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఏరియా కన్వీనర్ జె. పెంటయ్య, మున్సిపల్ జిల్లా నాయకులు ఒగ్గు రవి, హంసమ్మ, యాదమ్మ, నరసింహ, విజయ, చిట్టిబాబు, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

-అన్నదానంతో ఎంతో పుణ్యఫలం లభిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**నందిగామ, జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నవితరణ చేశారు.కఠిన నియమ నిష్ఠలతో దీక్ష చేసే అయ్యప్ప మాల ధారణ భక్తులకు అన్నదానం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అన్నవితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దేవాలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల్లోకెల్లా



అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. ఇరుముడి కట్టుకున్న స్వాములు సురక్షితంగా శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకుని రావాలని కోరారు. ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సతీషన్ గిరీషన్ నాయర్ గురుస్వామి, లక్ష్మయ్య గురుస్వామి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జిల్లెల రామ్ రెడ్డి కొంకళ్ల చెన్నయ్య, జంగ నరసింహులు యాదవ్, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అగ్గనూరు బస్వం, వావిలాల సుజీవన్, వంకాయల రాంరెడ్డి, జిల్లెల్ల బాల్ రెడ్డి, చాకలి నర్సింలు, తుమ్మల నర్సింలు స్వామి, మురళీమోహన్ (అప్పి), చించేటి కృష్ణ, జంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి, శ్రీను, బాలు, వెంకటేష్ ప్రతాపన్న వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు పీఏస్పీ తదితరులు పాల్గొన్నారు..

# డయల్ యువర్ డిఎం ప్రోగ్రామ్

**షాద్‌నగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" ప్రోగ్రామ్ షాద్‌నగర్ డిపో ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. పట్టణ ప్రజలు మరియు పరిసర గ్రామాల ప్రజలు తమ సూచనలు మరియు సలహాలను ఇవ్వడానికి ఈ ఫోన్ నంబర్ 9959226287 కు సంప్రదించవచ్చు.
డిపో మేనేజర్ ఈట్లు మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను, అభిప్రాయాలను నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని తెలిపారు. ప్రజలు తమ సలహాలు, సూచనలను తెలియజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పరిమళించిన మానవత్వం..

-విద్యార్థులకు నేటి నుండి ప్రభుత్వ జూనియర్ కలశాలలో మధ్యాహ్న భోజనం.
-ఎమ్మెల్యే సొంత ఖర్చులతో పెద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.

**షాద్ నగర్, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఉన్నత చదువుల నిమిత్తం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువును కొనసాగిస్తున్న 800 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మధ్యాహ్నం భోజన వసతిని కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వల్ల ఇబ్బంది పడుతున్న దుస్థితి తెలుసుకున్న ఆయన మానవత్వంతో స్పందించి నేటి నుండి విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యే వరకు భోజనాన్ని తన సొంత ఖర్చులతో పెట్టిస్తున్నారు.



# ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగల్ల అశోక్

**కడ్తాల, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలు స్వేచ్ఛతో, మానవత్వంతో జీవిస్తున్నారని కడ్తాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతిగంటి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు దోచుకోవడం తప్ప అభివృద్ధి పథంలో నడిపించలేదని, అప్పుల పాలు చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. భూమిలేని రైతుల గురించి ఏనాడైనా ఆలోచించలేదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టే మార్గం తప్ప ఇంకొకటి లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో రైతుల కొరకు సంక్షేమ పథకాలు చేపడుతుంటే, ప్రతిపక్షాలు ఓర్వలేక రాద్ధాంతం



చేస్తున్నాయని, ఇప్పుడు ప్రతిపక్షాలన్నీ నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని, తెలంగాణ ప్రజలంతా రేవంత్ రెడ్డి వెంట ఉన్నారని పోతిగంటి అశోక్ ఘాటుగా స్పందించారు రైతులకు సంవత్సరానికి 12,000 రూపాయలు రైతుబంధు పథకం అమలు చేయడం అర్చించదగ్గ విషయమని ఆయన వివరించారు. కుట్టలకు ప్లాట్లకు రైతుబంధు ఇచ్చి తెలంగాణలో సర్వనాశనం చేశారని, ఇకనైనా కల్లబొల్లి మాటలు చెప్పవద్దని ఆయన సూచించారు. దళితులపై ప్రేమ ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ అధ్యక్షుడిగాను, వర్కింగ్ ప్రెసిడెంట్ గాను దళితులను నియమించాలని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విమర్శ చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని పోతిగంటి అశోక్ స్పష్టం చేశారు.

# పిహెచ్ డి పూర్తి చేసిన హిందీ స్కూలు అసిస్టెంట్ శారదాకు సత్కారం ...

**శేరి గూడ, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి హిందీ భాషా విభాగములో పిహెచ్ డి పూర్తి చేసిన హిందీ స్కూలు అసిస్టెంట్ శారదా ని శేరి గూడ హిందీ స్కూలు కాంప్లెక్స్ లో హిందీ రిసోర్స్ పర్సన్స్ ఎమ్. డి. అజ్మత్ ఖాన్, శ్రీకాంత్ సమక్షంలో ఉపాధ్యాయులందరు ఘనంగా సన్మానించారు. ఉన్నత విద్యలో పిహెచ్ డి చేయడం ఎంతో సంతోష కరమని అజ్మత్ ఖాన్ తో పాటుగా హిందీ స్కూలు కాంప్లెక్స్ కు హాజరైన ఉపాద్యాయులు అన్నారు. ఇట్టి కార్యక్రమము లో డాక్టర్ జగన్నాథ్, శేరిగూడ సీనియర్ ఉపాద్యాయులు లింగమూర్తి తదితరులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నిరసన



వెల్దండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండలంలో బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకపోవడం, ప్రతిపక్షాలపై నింద వేయడం అనిచివేత ధోరణి అవలంబిస్తుందని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి పేర్కొన్నారు. జంగిలి యాదగిరి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ రైతులకు రైతుబంధు పథకం కింద ఎకరానికి 15,000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు 12,000 రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీశైల హైవేపై నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం, వెల్దండ మండల తాసిల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నరసింహా, సింగల్ విండో డైరెక్టర్ నాగుల నాయక్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, ప్రసాద్, లాలయ్య, చెన్నయ్య, నాగేష్, శ్రీను, రవికుమార్, సైదులు, అంజయ్య, నరసింహా, గిరి, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాచూరు గ్రామ రోడ్డు సమస్యపై ప్రజల ఆందోళన




వెల్దండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న రాచూరు గ్రామ రోడ్డు సమస్యపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, రాచూరు వెళ్లే రోడ్డును పట్టించుకోలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఈ రోడ్డు నరకయాతనగా మారుతుందని, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని వారు తెలిపారు. రాచూరు గ్రామ ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ, ఈ రోడ్డును పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని రాచూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈరోజు వెల్దండ బీజేపీ పార్టీ నాయకులు పాల్గొని, వెల్దండ మండల తాసిల్దార్ కార్తీక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాచూరు గ్రామ ప్రజలు బీటీ రోడ్డుగా మార్చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు బెక్కరి సురేందర్ రెడ్డి, శివశంకర్, ప్రేమ్ కుమార్, సుభాష్ గౌడ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల అభిమానం చాటుకున్న వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు




చారగొండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్ప్రెస్)
చారగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల బృందం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ పౌష్టికాహారం (స్నాక్స్) అవసరం ఉండటంతో, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ విషయాన్ని సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన భాస్కరరావు 5000 రూపాయలు పంపించారు. ఆ డబ్బులను జూపల్లి భాస్కరరావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఫిబ్రవరి వరకు ప్రతినెల ఐదు వేల రూపాయలు పౌష్టికాహారము (స్నాక్స్) కోసం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జూపల్లి భాస్కరరావు, చారగొండ మండల యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉర్కొండలో ఎంపీడీవో పర్యటన



ఉర్కొండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఉర్కొండ మండల పరిధిలోని ముచ్చర్ల మరియు పెల్లి రాంరెడ్డి పల్లి గ్రామాల నర్సరీలను ఈరోజు ఎంపీడీవో కృష్ణ సందర్శించారు. యుపిఎస్ ముచ్చర్ల పల్లి పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యా నైపుణ్యాలను చెక్ చేయడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాల పాఠ్యపుస్తకాలను చదివి వారి నైపుణ్యాలను పరిశీలించారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సూపర్ చెక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉర్కొండ ఎంపీడీవో కార్యదర్శులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఉచిత వైద్య శిబిరం



కడ్తాల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని మక్త మాధారం గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్, జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఉప్పల అఖిల్ బృందం కామినేని ఆసుపత్రి సహకారంతో గ్రామస్థులు 145 మంది వైద్య పరీక్షలు చేయించుకుని, తగిన మందులు తీసుకున్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం వల్ల నిర్వాహకులు మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జరుల దశరథ్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మాజీ సర్పంచ్ ముద్వేన్ సాయిలు, మాజీ ఎమ్పిటిసి బండి చంద్రమౌళి, ఉప సర్పంచ్ బండి గణేష్, ఆర్కొటం కృష్ణ, వగ్గు మహేష్, బొద్దు జనీల్, కృష్ణయ్య, చంద్రయ్య, జంగయ్య, అమృతం పాండు, మార్చ శేఖర్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కారులో మంటలు ఇద్దరు సజీవదహనం



ఘట్కేసర్, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో కారులో వేగంగా వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సజీవదహనం అయ్యారు. వివరాల్లోకి వెళితే, ఈ ప్రమాదంలో కారులో ఉన్న డ్రైవర్ ఫుట్‌పాత్‌పై పడి మృతి చెందగా, ముందు సీట్లో కూర్చున్న మరో వ్యక్తి కారులోనే చనిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గురైన కారుని మేడిపల్లిలోని ఓ ట్రావెల్ ఏజెన్సీ నుంచి సెల్ఫ్ డ్రైవ్ కోసం అద్దెకు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలికి చేరుకున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఘట్ కేసర్ సీఐ పరశు రామ్ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి గారిని కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



హైదరాబాద్,జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాకు సంబందించిన మెంబర్షిప్ మరియు జిల్లా పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసుకుని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి గారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహబూబాబాద్ ఎన్నికల ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నివేదిక ను అందజేశారు.వారితో పాటు జిల్లా అధ్యక్షులు వైవీ రావు, జోనల్ ఎన్నికల అధికారి పెద్దొళ్ల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో కూడా బీజేపీ మంచి ఆదరణ ఉందని,అద్భుతమైన మెంబర్షిప్ చేసారని కిషన్ రెడ్డి వారిని అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్



వెల్దండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల కుప్పగండ్ల గ్రామంలో గోరేటి భరత్ ( s/o శీను) అకాల మరణం చెందారు. ఈ వార్త తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆయన కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటానని తెలిపారు. అదేవిధంగా, కుప్పగండ్ల గ్రామంలో తోట (మున్నూరు) రామస్వామి అకాల మరణం చెందారు. ఈ వార్త తెలుసుకున్న ముక్తాల శేఖర్, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్, మాజీ 3వ వార్డ్ నెంబర్ కొమ్మ గోలి వెంకటయ్య గౌడ్, గోరేటి పారేశా, మున్నూరు వెంకటేష్, గోరేటి రాములు, జిల్లాల శ్రీను, ఎండి జాంగిర్, గోరేటి బుచ్చయ్య, గోరేటి కృష్ణయ్య, గోరేటి బాలస్వామి, అశోక్, శ్రీకాంత్, వంశీ, భరత్, బిఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ




కల్వకుర్తి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన రామకోటి మరియు వెల్దండ మండలానికి చెందిన కుట్ర గ్రామానికి చెందిన గణేష్ నిన్న రాత్రి జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాద ఘటన తెలిసిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇరువురి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

## కస్తూరిబా పాఠశాల ను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

తలకొండపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
తలకొండపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థినిలు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల ఆవరణ చుట్టు అపరిచిత వ్యక్తులు, అల్లరి చిల్లరగా తిరిగేవారు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తే, స్థానిక ఉపాధ్యాయ సిబ్బందికి లేదా స్థానిక నాయకులకు, అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత కొన్ని రోజులుగా హాస్టల్లో విద్యార్థినీల వాష్ రూమ్లలో సీసీ కెమెరాలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న



సంఘటనలు జరుగుతున్నాయని, ఇలాంటివి జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా, పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించి, ప్రభుత్వం మిస్ చార్జీలు పెంచినందున విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహా, ఇటమోని మల్లేష్, పొతూగంటి గణేష్, బోల యాదగిరి, ఆవంచా నరసింహారెడ్డి, యాదగిరి, పోతుగంటి మల్లేష్, పురుషోత్తం, సురేష్, రాజశేఖర్ రెడ్డి, కటిక వెంకటేష్, రాఘవేందర్ రెడ్డి, పెరుమండ్ల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# అమూల్య బాల్యానికి ఎవరు లేరు అండ





-ప్రభుత్వము లక్షలు ఖర్చు చేసిన లక్ష్యాలు చేరుకొని విద్య

-పేద పిల్లలను చేర్చుకొని పెడదారి పట్టిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

-అభం శుభం తెలియని చిన్నారులతో నీళ్ళు మోపిస్తున్న పాఠశాల సిబ్బంది

-కలెక్టర్లకు కనపడదా? అధికారులకు వినబడదా?





**గోపాల్ పేట, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పిల్లలు బడికి.. పెద్దలు పనికి అని అన్నారు కానీ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి, అభం శుభం తెలియని పేద, నిరుపేద విద్యార్థులను విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రవేటు పాఠశాలలకు ధీటు అట్టహాసంగా బడిబాట కార్యక్రమాలు నిర్వహించి ప్రజా ప్రతినిధులు గెజిటెడ్ ఆఫీసర్స్, కలెక్టర్లు సహితం బోలెడు మాటలు చెప్పి, విద్యార్థులను వారి తల్లిదండ్రులను బొక్క బోర్ల పడే విధంగా సర్కారు చదువులు సాగక పేదవారికి సరైన విద్య అంధక భవిష్యత్ లో ఉన్నత చదువులకు దూరమైతు బతుకులు చిదిమిపోతున్నాయి అని చెప్పడానికి బుద్దారం ప్రాథమిక పాఠశాల ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఘటన ఒకటే కాదు ఇలాంటి ఘటనలు చాలా ప్రాంతాల్లో జరుగుతున్నాయని చాలామంది విద్యావేత్తలు, గత ప్రభుత్వంలోనూ ప్రస్తుత ప్రభుత్వంలోనూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రయోజనం లేదని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి ఘటన ఆధారంగా తీసుకొని మధ్య తరగతి వారు ప్రైవేట్ పాఠశాలలకు సంపన్నులు కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని ఇటు ప్రభుత్వంలోనూ అటు ప్రైవేట్ లోను పిల్లల హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైనట్లు స్పష్టంగా కనబడుతుంది. ప్రభుత్వం బడ్జెట్లో సింహ భాగము రూపాయలు ఉపాధ్యాయులకు ఖర్చుపెట్టినప్పటికీ ఉపాధ్యాయులు సరియైన న్యాయం చేయడం లేదని కళ్ళకు కట్టినట్లుగా కనబడ్డ అధికారులు కూడా ఒక ప్రభుత్వ ఉద్యోగులే కావడమా? మరి ఏవైనా కారణాలు ఉన్నాయా? ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల సైతం ఈ విషయము స్పష్టంగా కనబడుతుంది. బాలల హక్కుల పై వారోత్సవాలు అవగాహన సదస్సులు, వాలంటీర్ వ్యవస్థలు, న్యాయవాదులు న్యాయవ్యవస్థలు, ఎంతోమంది పనిచేసినట్లు 70 సంవత్సరాల నుంచి వార్తాపత్రికల్లోనూ మీడియాలోనూ పున్నాను పుంకాలుగా చెప్పుకుంటున్నప్పటికీ ఫలితాలు శూన్యం దీనికంతటికి పరిష్కారం ఉపాధ్యాయుల పిల్లలు అధికారుల పిల్లలు ప్రజా ప్రతినిధులు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివే వరకు దీంట్లో మార్పు రాదని ఇలాంటి వ్యాసాలు ఎన్ని రాసినా ప్రభుత్వం దున్నపోతు పై వాన పడే తీరు కనబడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా దాదాపుగా లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేసిన లాభం లేకపోవడం.

**ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఏ ఇ సాయి రెడ్డిని వివరణ కోరగా**

అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా డ్రికింగ్ వాటర్ కు, ఎలక్ట్రీషన్ వర్క్ కు, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పనులు కూడా కంప్లీట్ చేశామని, నీళ్ళ ప్రాబ్లెమ్ కానీ, ఇంకా ఏ సమస్య కూడా పాఠశాలలో లేదు అని అన్నారు.. పాఠశాలలో మరీ ఎందుకోసం విద్యార్థుల చేత నీళు ్ళ మోపించారో తెలియదన్నారు.

# సీసీఎల్ టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీ ఏకగ్రీవం







**హైదరాబాద్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ కోసం సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) తాజాగా శాఖ ప్రధాన కార్యాలయమైన సీఎల్ఏలో పాగ వేసింది. రాష్ట్రంలో వ్యవస్థ బలోపేతంలో భాగంగా టీజీఆర్ఎస్ఏ నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సోమవారం సీసీఎల్ఏ యూనిట్ టీజీఆర్ఎస్ఏ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీజీఆర్ఎస్ఏ గౌరవ అధ్యక్షులు, తెలంగాణ జైంట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, మహిళా అధ్యక్షురాలు సుజాత చౌహాన్ రి. అధ్యక్షుడిగా ఆర్ ఎం.పల్లవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్వీ సుమిత్ర, డి.సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీగా యశ్వంత్, కల్చరల్ సెక్రటరీగా విద్యా దీప్తి, జైంట్ సెక్రటరీ ఆర్.సురేష్, కె.వినగ్ఉజిశ్వర బిటీకుమార్. సీహెచ్.ఉషారాణి, ఎండీ ఇక్రముద్దీన్, డి.సాయినాథ్, అక్బర్ తాబ్రెజ్, దివ్య, ఎండీ అహ్మద్ షరీఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో సీసీఎల్ఏ ప్రతినిధులు టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కమిటీలోనూ సీసీఎల్ఏకు సముచ్చిత డిజైన్ కల్పించడం జరిగింది. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డి.శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కె.మంజుల, కార్యదర్శులుగా ఎం.సంతోష్‌లాల్, ఎం.సాయికృష్ణ, జైంట్ సెక్రటరీగా పి.సురేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మీర్ వర్తూజ అలీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు

-మ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, జనవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్ స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యనాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి తలకొండపల్లి కాంగ్రెస్ ఆర్థిక సహకారం



**తలకొండపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన షావుకు సువర్ణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 4,000 రూపాయల ఆర్థిక సహకారం అందజేశారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేందర్ రెడ్డి తనవంతుగా 1,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవంచ నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, ఇటమిని మల్లేష్, బోళ్ళ యాదగిరి, సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, పోతుగంటి గణేష్, ప్రభాకర్ రెడ్డి, పోతగంటి మల్లేష్, గిరిధర్ రెడ్డి, కుమ్మరి యాదగిరి, మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, రాఘవేందర్, పురుషోత్తం, ఆకుల శ్రీను, కటిక వెంకటేష్, పోతుగంటి సురేష్, ఎండి పాషా, ప్రభాకర్, ఇప్పగడ్డ శ్రీను, పెరమండ్ల భాస్కర్, రాములు, మంగలి, చేన్నయ్య, పెరుమండ్ల మైసయ్య, సుదర్శన్, శ్రీశైలం, కాటిక లక్ష్మయ్య, ఉపనమని మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి జగన్ పుట్టినరోజు వేడుకలు




**కల్వకుర్తి, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి పట్టణ పరిధిలో ప్రముఖ న్యాయవాది, ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ పుట్టినరోజు సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మల్లెపల్లి జగన్ పుట్టినరోజు శుభాకాంక్షలు అందించారు. వెల్దండ మల్లెపల్లి జగన్ యూత్ సభ్యులు దాసరి లింగం, కోటి నారాయణ, సామ దశరథం, రామస్వామి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మల్లెపల్లి జగన్ కలకాలం ఆరోగ్యంగా ఉండాలని, దళితుల అభివృద్ధికి పాటుపడుతూ, అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**– దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**పిఏ పల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పిఏ పల్లి మండల పరిధిలోని అంగడిపెట X రోడ్డులో గల మణికంఠ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు ఏర్పాటు చేసిన "ఉమ్మడి పిఏ పల్లి మండల ముఖ్య కార్యకర్తల" సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో గ్రామాల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఆరోగ్యారెంటీలను అమలు చేసి దేశానికే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టడంతో లక్షలాది మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. గృహ అవసరాలకు విద్యుత్ భారం పడకూడదనే సంకల్పంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 ఉచిత సిలిండర్ శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐదు లక్షలు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం నామమాత్రంగా రుణమాఫీ చేసి రైతులను మోసం చేసిందని, రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, గడపగడపకు ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి, రాబోయే స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అడేపూ సతీష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంసింగ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కాసిరెడ్డి జయంత్ రెడ్డి, ముచ్చర్ల శ్రీకాంత్, చంద్రా రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో నూతన గ్రంథాలయ ప్రారంభం



**నాగర్ కర్నూల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి తలవంత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు... ఎమ్మార్వో కార్యాలయం ముందు ఓబిసి మోర్చా ధర్నా



**అంబర్పేట్, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కామారెడ్డి డిక్లరేషన్ బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు పరుచాలని డిమాండ్ చేస్తూ జనవరి 7వ తేదీ ఉదయం 10.30 నిమిషాలు అంబర్‌పేట ఓబీసీ మోర్చా అద్వర్యంలో అంబర్‌పేట మండల కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి వినతి పత్రం సమర్పించలని నిర్ణయించడం జరిగింది. అని పత్రికా సమావేశం ద్వార బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ తెలియచేశారు. అదేవిదంగా. కార్యక్రమానికి బీజేపీ మరియూ ఓబీసీ మోర్చా నాయకులు పలుగొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా అంబర్‌పేట కన్వీనర్ ఎస్. వెంకట్ స్వామిగౌడ్, మోర్చా నాయకులు ఎస్.నర్సింగరావు, వెంకటేష్ దయాళ్, ఎంబి.కిషోర్ కుమార్, అయోధ్య రాములు, బి.ఈశ్వర్, మేరు రమేష్, రాజు నేత తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు రూపుమాపడానికి కామన్ స్కూల్ విదానమే పరిష్కారం!

**-టిపిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రొఫెసర్ హరగోపాల్...**




**హైదరాబాద్, జనవరి 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రారంభ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ టీపీటీఎఫ్ 2025 నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న అసమానతలను రూపుమాపడానికి కామన్ స్కూల్ అమలు చేయడమే పరిష్కారం. టిఆర్ఎస్ పాలనలో జరిగిన విద్యారంగ విధ్వంసం నుండి బయట పడాలంటే రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం కేటాయించాలని నిర్ణయించింది. అందరికీ ఉచితంగా సమానమైన ప్రమాణాలు గల విద్య అందించాలని. అదేవిధంగా రాష్ట్రంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె.లక్ష్మీనారాయణ, టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నే బోయిన తిరుపతి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు వై.అశోక్ కుమార్, కార్యదర్శులు లక్ష్మయ్య యాదవ్, డి.రాజయ్య ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాశరావు, పిడిఎస్ యు విద్యార్థి సంఘ నాయకులు టి.రామకృష్ణ పి.మహేష్ ప్రదీప్, ఏ.విజయ్ కొనసాగుతున్నారు.

# రైతు భరోసా ఇవ్వాలని మహిళా కూలీల నిరసన





**వరంగల్ డిక్లరేషన్ హామీలు భోగిమంటల్లో కాల్చిన రైతులు మద్దతు తెలిపిన బి.ఆర్.ఎస్**



**వనపర్తి, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
సమగ్ర రుణ మాఫీ,రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తాం బి.ఆర్.ఎస్ నాయకులు స్పష్టంగా, ఈ విషయంలో చాలా పెద్ద మొత్తంలో పోరాటం చేస్తామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి 15000 చెల్లించాలి అని బి.ఆర్.ఎస్ డిమాండ్ చేసింది ఈరోజు మండలములోని పెద్దగూడెం గ్రామములో నాట్లు వేస్తున్న మహిళా కూలీలు రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని మహిళకు 2500ఇస్తామంటే గంప గుట్టగా ఓట్లు వేసామాని కె.సి.ఆర్ హయాములో వచ్చే రైతు భరోసా బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పెద్దగుడెం చౌరస్తాలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలసి రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారం కోసం ఆరు గ్యారంటీలు, 420హామీలు ఇచ్చి నేటి ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందిఅని ముఖ్యంగా రైతులకు సమగ్ర రుణ మాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీకి 40వేలకోట్లు అవసరమని ప్రకటించి క్యాబినెట్ నందు 27వేల కోట్లకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం కేవలం 17వేల కోట్లు ఇచ్చి అరకొర రుణ మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. అంతే కాకుండా అధికారం వచ్చిన 100రోజులలో రైతు భరోసా ప్రతి ఏకారానీకి15000ఇస్తామని ఇప్పుడు నాన కొర్రీలు,ఆంక్షలు పెట్టీ ఎకరానికి 12000వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. గతములో కె.సి.ఆర్ గత ప్రభుత్వములో కేటాయించిన 7600 కోట్లు మాత్రమే ఇచ్చిన ఈ ప్రభుత్వం ఒక్క పైసా కూడా రైతు భరోసా ఇవ్వకుండా వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టింది. ఇప్పుడేమో వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000వేలు ఇస్తామని అధికుడా జనవరి 26తర్వాత ఇస్తామని చెబుతూ స్పష్టత లేకుండా ప్రకటనలు చేయడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు.అదేవిధంగా కౌలు,రైతు కూలీలకు ఇస్తామన్న 12000వేల గురించి ఊసే లేదు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎగ్గొట్టిన 7500 మరియు పెంచిన 2500తో కలిపి ఎకరానికి 17500రూపాయలు చెల్లించాలని బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులకు ఈ ప్రభుత్వం బకాయిపడ్డ 26వేల కోట్ల రైతు భరోసా, కౌలు రైతులకు,రైతు కూలీలకు 12000వేలు చెల్లించేవరకు రైతులతో కలసి పోరాడుతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి.కురుమూర్తి యాదవ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందీమల్ల .అశోక్, గంధం.పరంజ్యోతి, రఘువర్ధాన్ రెడ్డి, మాధవ్ రెడ్డి, డెవర్ల.నరసింహ ,సుదర్శన్ రెడ్డి,నరేష్, చిట్యాల.రాము,బండారు కృష్ణ, నాగన్న యాదవ్ ఉంగ్లమ్. తిరుమల్, స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, జోహేబ్ హుస్సేన్, ఆరీప్ ,శ్రీను, ఇమ్రాన్,ధర్మా నాయక్,బాలకృష్ణ,నారాయణ నాయక్, టీక్యా నాయక్,మాజీ సర్పంచ్. కొండన్న,అశోక్ కుమార్,తెలుగు .వెంకటయ్య,చోటు, సుధాకర్ చారి ,బాబు నాయక్, నందిమల్ల.సుబ్బు,రామస్వామి,శివ లక్ష్మణ్ గౌడ్ ,ముని, అఖిలందర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని రైతుల డిమాండ్




**ఆమనగల్, జనవరి 5 ((నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండా తండవాసులు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం కారణంగా సన్నకారు, చిన్నకారు రైతుల భూములు కోల్పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కందుకూరు రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ, ఆమనగల్ ఎమ్మార్వోలను కలసి తమ బాధలను వినిపించారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం వల్ల తమ భూములు కోల్పోవడం, దానివల్ల జీవన ఉపాధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం 201 సర్వే నెంబర్ గవర్నమెంట్ భూమిలో రోడ్డును మళ్లీ వేయాలని రైతులు కోరుతున్నారు. రైతులు మాట్లాడుతూ, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి పచ్చని పంట పొలాలను రాష్ట్ర ప్రభుత్వం గుంజుకుంటోందని, ఈ వెంటనే నిలిపివేయాలని అన్నారు. అధికారులు ల్యాండ్ సర్వేను కొనసాగిస్తే, రాష్ట్ర ప్రభుత్వాలపై



పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మణిపాల్, బోడ్యి, చందర్, పాండు, రవి రాథోడ్, విజేందర్, రాజా, వినోద్, గోపి, శివరాం, కుమార్ తదితరులు ఉన్నారు

## ఈ నెల 9న విచారణకు హాజరుకావాలి

**కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు**



**హైదరాబాద్,నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఫార్ములా ఈ–రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఈ సారి న్యాయవాది సమక్షంలో ప్రశ్నిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

**–ప్రధాని మోదీ**



**హైదరాబాద్, నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం.

# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

**ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక**

**హైదరాబాద్,నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్



కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు.మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

## కారులో ఇద్దరు సజీవదహనం

**–ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు**
**–దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి**



**హైదరాబాద్,నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

**పడిపోయిన తల్లీకూతురు**



**న్యూఢిల్లీనీలగిరి ఎక్స్ ప్రెస్)**

పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. రాష్ట్రంలో ఓటరల్ సంఖ్య 3,35,27,925

## జిల్లా ఎస్పీని కలిసిన బీసీ పొలిటికల్ జేఏసీ

**నాగర్ కర్నూల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్‌ను సోమవారం బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నాజు అరవింద్ చారి మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రధాని మోదీతో సత్య నాదెళ్ల భేటీ.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెండ్ల కలవడం జరిగింది...

## బిజినెస్


# ఒక్కరోజే రూ.700 తగ్గిన బంగారం.. వెండికీ హాల్ మార్కింగ్..!

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం ధర రూ.700 తగ్గి రూ.79,000లకు పడిపోయింది. శుక్రవారం పది గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.79,700 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.300 వృద్ధితో రూ.90,700లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.90,400 వద్ద ముగిసింది. సోమవారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 తగ్గి రూ.78,600 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.79,300 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.247క్షీణించి, రూ.77,070 పలికింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.479 పతనమై రూ.89,700 వద్ద ముగిసింది. ఇదిలా ఉండగా, కన్జూమర్ డిమాండ్లకు అనుగుణంగా వెండి, వెండి ఆభరణాల విక్రయంపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే విషయమై సంబంధిత వాటాదారులతో సంప్రదించి చర్య



తీసుకోవాలని బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా (బీఎస్ఐ)ని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశించారు. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ కామెక్స్‌లో ఔన్స్ బంగారం 0.18 శాతం పుంజుకుని 2,659.60 డాలర్లు పలికింది. ఔన్స్ బంగారం 30.87డాలర్లకు చేరుకుంది. హాలీడే సీజన్ నేపథ్యంలో గత 20 ఏండ్ల తర్వాత జనవరిలో బంగారం ఆభరణాలకు డిమాండ్ పెరిగిందని జ్యువెల్లరీ ఆభరణాల వ్యాపారులు చెప్పారు

## చౌక ధరకే ఐటెల్ ఏ80.. ఇవీ స్పెషిఫికేషన్స్..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఏ80 ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. హెచ్‌డీఆర్ మద్దతుతో 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా కలిగి ఉంటుంది. 5,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్ చేస్తే ఈ బ్యాటరీ మూడు రోజులు పని చేస్తుంది. బ్యాటరీ స్టేటస్, నోటిఫికేషన్లు, ఇతర అలర్ట్స్ సమాచారం సమగ్రంగా తెలుసుకునేందుకు డైనమిక్ బార్ ఫీచర్ ఉంటుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు లభిస్తుంది. ఆఫ్‌లైన్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయొచ్చు. కొనుగోలు చేసిన వంద రోజుల్లో ఫ్రీ స్క్రీన్ రీప్లేస్ మెంట్ గ్యారంటీ చూపుతుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.7- అంగుళాల హెచ్‌డీ ం ఐపీఎస్ డిస్‌ప్లే ఉంటుంది. మూడు రంగులు - గ్లాసియర్ వైట్, స్టాండ్ స్టోన్ బ్లాక్, వేవ్ బ్లూ రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఒక్టాకోర్ యూనిసోక్ టీ603 చిప్ సెట్ ఉంటది. ఆండ్రాయిడ్ 14 గో ఎడిషన్ వర్షన్‌పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు లాగ్ ఫ్రీ పెర్ఫార్మెన్స్ ఉంటుంది.ఐటెల్ ఏ80 ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ రేర్ కెమెరా సెన్సర్ విత్ హెచ్‌డీఆర్ సపోర్ట్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్స కెమెరా ఉంటుంది. రేర్ కెమెరా మాడ్యూల్ తోపాటు నోటిఫికేషన్ లైట్ ఉంటుంది.బ్యాటరీ స్టేటస్, ఇతర అలర్ట్స్ తెలుసుకోవడానికి డైనమిక్ బార్ ఉపకరిస్తుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 10వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్‌తో మూడు రోజుల పాటు బ్యాటరీ లైఫ్, 18 గంటల వీడియో ప్లే బ్యాక్, 31 గంటల కాల్ టైం కెపాసిటీ ఉంటుంది. సిగ్నల్ స్టెబిలిటీ మెరుగుదల, బ్యాటరీ లైఫ్ పొడిగింపునకు అల్ట్రా పవర్ సేవింగ్ మోడ్, స్మార్ట్ లింక్ం ఫీచర్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది.

## ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లు 9న ఆవిష్కరణ..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో తన ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్లో ఈ నెల తొమ్మిదో తేదీన ఆవిష్కరించనున్నది. ఒప్పో రెనో 13 5జీ ,తోపాటు ఒప్పో రెనో 13 , ఒప్పో రెనో 13 ప్రో ఫోన్లు కూడా ఆవిష్కరిస్తారు. ఈ ఫోన్లలో ఒప్పోస్ సిగ్నల్ బూస్ట్ ఎక్స్1 చిప్స్‌తోపాటు మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎస్వోసీ ప్రాసెసర్‌లు ఉంటాయి. గత నవంబర్‌లో చైనాలో ఈ ఫోన్లను ఆవిష్కరించారు.

ఒప్పో రెనో 13 5జీ సిరీస్ ఫోన్ల ధరవరలు ఇలా

ఒప్పో రెనో 13 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.37,999, 8జీబీ ర్యామ్ విత్ 256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.39,999 పలుకుతుందని భావిస్తున్నారు. ఇక ఒప్పో రెనో 13ప్రో



5జీ ఫోన్ విత్ 12 జీబీ ర్యామ్ అండ్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.49,999, 12జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ అండ్ 512జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.54,999 పలుకుతాయి.

# ఇంగ్లండ్ జట్టుతో టీమిండియా టీ20 సిరీస్

### శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం


టీమిండియా ప్రస్తుతం ఇంగ్లండ్ జట్టులో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది. జనవరి 22 నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ముందుగా టీ20 సిరీస్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. అయితే, టీ20 సిరీస్ ఆడనున్న శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే, ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే అవకాశాలు కూడా తగ్గిపోయినట్లేనని తెలుస్తోంది. కానీ, సంజూ శాంసన్ అభిమానులకు ఖచ్చితంగా షాక్ ఉండనుంది. నిజానికి గతేడాది టీ20 ఇంటర్నేషనల్‌లో నిలకడగా రాణిస్తున్న శాంసన్‌కు వన్డే జట్టులో చోటు దక్కేలా కనిపించడం లేదు. ఇటీవలి నివేదికల ప్రకారం, ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టులో శాంసన్ స్థానం ఫిక్స్ అయింది. అయితే, అతను వన్డే సిరీస్ నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో శాంసన్ ఆడకపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడడం కష్టమే. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి రిషబ్ పంత్ సెలక్టర్ల మొదటి ఎంపికగా మారింది. వన్డే జట్టులో శాంసన్ ఎంపిక కాకపోవడానికి ప్రధాన



కారణం అతను విజయ్ హజారే ట్రోఫీలో ఆడకపోవడం. నిజానికి, కేరళ తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడిన తర్వాత, విజయ్ హజారే ట్రోఫీ కోసం శాంసన్ జట్టులో ఎంపిక కాలేదు. టోర్నీ ప్రారంభానికి ముందు వాయనాడ్‌లో జరిగిన మూడు రోజుల శిక్షణా శిబిరానికి శాంసన్ హాజరుకాలేదు. దీంతో అతడిని జట్టులోకి తీసుకోకూడదని బోర్డు నిర్ణయించింది. అయితే ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ బోర్డు అతని ప్రకటనను పూర్తిగా విస్మరించింది. ఏది ఏమైనా కేరళ జట్టు టోర్నీలో గ్రూప్ స్టేజ్ దాటి వెళ్లలేక పోవడంతో ఇప్పుడు ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు ఎలాంటి క్రికెట్ ఆడాలనే ఆశ కూడా శాంసన్ కు మిగలడం లేదు. టీ-20 సిరీస్‌లో శాంసన్ చాలా బాగా రాణిస్తే, బహుశా అతనికి అవకాశం ఉండవచ్చు. కానీ, ప్రస్తుత అప్‌డేట్‌ల ప్రకారం, శాంసన్స్ వన్డే క్రికెట్‌లో మరోసారి నిరాశ చెందాల్సి ఉంటుంది.

## అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కమిన్స్, నాథన్ లియాన్

బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అగ్రస్థానంలో నిలిచాడు. అయితే, ఇప్పుడు ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్, నాథన్ లియాన్ తొలి రెండు స్థానాలను ఆక్రమించారు. బ్రిస్బేన్‌లో 3వ టెస్టు మ్యాచ్‌లో రవిచంద్రన్ అశ్విన్ హఠాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ రిటైర్మెంట్ తర్వాత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు తీసిన అశ్విన్ రికార్డును బద్దలు కొట్టడంలో ఆసీస్ బౌలర్లు విజయం సాధించారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో మొత్తం 41 మ్యాచ్‌లు ఆడిన రవిచంద్రన్ అశ్విన్ 78 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేశాడు. ఈ సమయంలో అశ్విన్ 1479




ఓవర్లు వేసి మొత్తం 195 వికెట్లు పడగొట్టాడు. టీమిండియాతో జరుగుతున్న 5వ టెస్టు మ్యాచ్‌లో నాథన్ లియాన్ వికెట్ తీసి అశ్విన్ రికార్డును బద్దలు కొట్టాడు. 2019 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ సిరీస్‌లో 85 ఇన్నింగ్స్‌ల్లో 1932 ఓవర్లు బౌలింగ్ చేసిన నాథన్ లియాన్ ఇప్పటివరకు 196 వికెట్లు పడగొట్టాడు. నాథన్ లియాన్, అశ్విన్‌ల రికార్డులను బద్దలు కొట్టిన ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ వీరిద్దరిని అధిగమించడం విశేషం. సిడ్నీ టెస్టు మ్యాచ్‌లో 5 వికెట్లు పడగొట్టిన పాట్ కమిన్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ సిరీస్‌లో 200 వికెట్లు తీసిన ప్రపంచంలోనే మొదటి బౌలర్‌గా నిలిచాడు. ఈ ఘనత సాధించడానికి పాట్ కమిన్స్ 47 టెస్టు మ్యాచ్‌లు పట్టాడు. 2019 నుంచి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను ఆడుతున్న కమిన్స్ మొత్తం 88 ఇన్నింగ్స్‌ల్లో బౌలింగ్ చేశాడు. ఈసారి 1535.5 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 200 వికెట్లు పడగొట్టాడు. దీని ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో రెండు వందల వికెట్లు పూర్తి చేసుకున్న ప్రపంచంలోనే తొలి బౌలర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

## స్పోర్ట్స్

## బ్యాటింగ్ వైఫల్యమే టీమిండియా ఓటమికి కారణం

### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో పరుగులు చేయడం చాలా ముఖ్యమని, 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో గెలుచుకున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ విజయంతో సిరీస్‌తో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత ఘోర పరాజయంపై స్పందించిన గంగూలీ.. ఈ ఓటమికి ఏ ఒక్కరినో నిందించలేమన్నాడు. 'బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సరిగ్గా బ్యాటింగ్ చేయలేదు. టెస్ట్ క్రికెట్‌లో విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ బాగా చేయాలి. ఎక్కువ పరుగులు నమోదు చేయాలి. 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవు. టీమిండియా 350-400 పరుగులు చేయాలి. ఈ పరాజయానికి ఏ ఒక్కరినో నిందించలేం. బ్యాటర్లంతా సమష్టిగా విఫలమయ్యారు. అందరూ రన్స్ చేయాల్సిందే. విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. త్వరలోనే తన బలహీతను అధిగమించి ఫామ్ అందుకుంటాడు. చివరి టెస్ట్‌కు దూరంగా ఉండటం రోహిత్ శర్మ వ్యక్తిగత నిర్ణయం. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో రోహిత్ శర్మకు బాగా తెలుసు.'అని గంగూలీ పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో ఓ సెంచరీ సాయంతో 190 పరుగులు చేయగా.. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే టీమిండియాలో స్టార్ సంస్కృతికి తెరదించాలని మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.